జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 22 | ఏప్రిల్, 2025 | పేజీలు 5

## ఎమ్మెల్సీ కవితను కలిసిన దాసురావు, ప్రమీల దంపతులు



**తల్లాడ, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తనయ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల నాయకులు దిరిశాల దాసురావు, తల్లాడ మాజీ జడ్పిటిసి దిరిశాల ప్రమీల దంపతులు కలిశారు. ఆదివారం రాత్రి కల్లూరు మండలంలోని లింగాల గ్రామంలో ఓ నూతన గృహప్రవేశానికి కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా దాసురావు దంపతులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య కవితకు వారిని పరిచయం చేసి కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

- 100కు పైగా కంపెనీలలో 5 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహణ
- త్వరలో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు కసరత్తు
- 9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి ప్రోత్సాహం
- యువత మత్తు పదార్థాలు, సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండాలి
- మధిర పట్టణం రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం

# యువతకు ఉపాధి కల్పనకోసమే మూడంచెల వ్యూహం

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** కోరి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పన కోసం ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. 5 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో సోమ వారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు

- మిగతా 2లో



## ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ కవితతో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ కుమార్తె, తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తో కలిసి భద్రాచలం హరిత హోటల్ లో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం లో పాల్గొన్నారు.ఈ సమావేశం లో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే లు వనామా వెంకటేశ్వర్రాం రావు,చంద్రావతి, హరిప్రియ నాయక్, మాజీ చైర్మన్లు దీండిగాల రాజేందర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు , ఉద్యమకారులు బొమ్మడిరామూర్తి, రామకృష్ణ, నరేందర్, సతీష్, నిమాలకొండ వంశీ గౌడ్,వీరు నాయక్, బడికల శ్రవణ్ కుమార్,జాగృతి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# 35 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వివరాలు 5లో



## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం

### ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసా చారి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సోమవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు ఖమ్మం విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయము నందు విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కారం ఇనుగుర్తి శ్రీనివాస చారి, జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఫోన్ఇన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. విద్యుత్ వినియోగదారులకు సమస్యలు ఏమైనా ఉన్నచో అనగా పవర్ సప్లయ్ పొజిషన్, బిల్లింగ్, సర్వీస్ రిలీజ్, లో వోల్టేజ్ ప్రాబ్లమ్స్ మరియు ఏ విదమైన సమస్యలు పై వినియోగదారులు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంటగ్ కి, సెల్ నెంబర్ 9440811525 కు కాల్ చేసి వినియోగదారులు తమ యొక్క సమస్యలు ను తెలియజేయవలసిందిగా కోరనైనది. ఈ కార్యక్రమంలో డివిజినల్ ఇంజనీర్లు కూడా పాల్గొంటారు.

## కల్లూరు స్ఫూర్తి ఫౌండేషన్ ఆఫీస్ ను సందర్శించిన చైర్మన్





**కల్లూరు, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) :** స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఉయ్యూరి శ్రీ వ్యాల్ వారి సతీమణి ఉయ్యూరి వెంకటేశ్వరి కిరణ్ కుమారి (జిఎస్ టి సూపరింటెండెంట్ హైదరాబాద్) ఆదివారం కల్లూరు స్ఫూర్తి ఫౌండేషన్ ఆఫీస్ ను సందర్శించారు.ఈ సందర్బంగా కల్లూరు చుట్టుపక్కల పేదల ఉన్నత చదువులు చదువుతున్న ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని కొనియాడారు.సేవా గుణాన్ని మెచ్చుకొని కిరణ్ కుమారి స్ఫూర్తి ఫౌండేషన్ లో బాగంగా జల్ది సాత్విక కు క్రీడల్లో రాణించేందుకు ప్రోత్సాహ బహుమతిని శ్రీవ్యాల్ దంపతులు,ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు ఆధ్వర్యంలో విద్యార్థికి అందించటం జరిగింది. బహుమతిని అందించిన ధాత కిరణ్ కుమారికి,శ్రీవ్యాల్ కి, రామారావు కి సాత్విక తల్లీదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.అతి తక్కువ కాలంలో దాదాపు 40 మంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించటం చాలా గొప్ప విషయం అని కొనియాడారు.ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ కి వాలంటీర్లు సన్మాన పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు,వాలంటీర్లు ఉబ్బన బాబురావు,రామకృష్ణ, లబ్ధిదారులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మరోకరు మృతి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరోకరు మృతి చెందాడు... వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని బోదులబండ సమీపంలోని ఓ గ్రానైట్ లో పని చేస్తూ... జీవనోపాధి కోసం కొన్నేళ్ల క్రితం రాజస్థాన్ నుంచి వచ్చారు. ఆదివారం రాత్రి పని ముగించుకుని బైక్ పై నేలకొండపల్లి వస్తుండుగా...లారీ ఢీకొన్న ఘటన లో హరికిరణ్ (36) నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన తో పాటు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ రాజబహుదూర్ (22), రాంజీలాల్ (23) లు పరిస్థితి విషమించటం తో ఖమ్మం తరలించారు. చికిత్స పొందుతూ రాంజీలాల్ సోమవారం మృతి చెందాడు. మరోకరు చికిత్స పొందుతున్నారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఖమ్మం ప్రభుత్వ -హస్పిటల్ మృతదేహం కు పోస్టుమార్టమ్ ను నిర్వహించారు.

# యువతకు ఉపాధి కల్పన కోసం మూడంచెల వ్యూహం

(మొదటి పేజీ తరువాయి )

భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఉద్యోగ మేళాలో 100కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా పాలకులు యువత ను నిర్లక్ష్యం చేశారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా మొదట పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రక్షాళన చేసి జాబ్ కేలండర్ విడుదల చేసామని, మొదటి దశలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 56 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలోనే మరో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని అన్నారు. రెండవ దశలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న గ్లోబలైజేషన్ లో భాగంగా వస్తున్న మార్పులను అలవర్చుకొని బహుళ జాతుల సంస్థలకు రాష్ట్రంలో అవసరమైన వనరులు కల్పించి భారీ ఎత్తున పెట్టుబడులు, వీటి ద్వారా యువతకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు సాధిస్తున్నామని అన్నారు. మూడవ దశలో ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యువతకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని, స్వయం ఉపాధి కోసం ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు కేటాయించామని అన్నారు. చదువు పూర్తి చేసుకున్న వారు ఖాళీగా ఉండకుండా, సొంత ఆదాయంతో ముందడుగు వేసేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని, ఇక్కడ ఉద్యోగం పొందిన వారు ఇక్కడితోనే ఆగిపోకుండా ఇది మొదటి మెట్టుగా భావించి వచ్చిన





జీతంతో వారి జీవితంలో పెట్టుకున్న గొప్ప లక్ష్యాలను సాధించాలని సూచించారు. నేడు మధిర పట్టణంలో నిర్వహించే జాబ్ మేళా ద్వారా ఒకే రోజు 5 వేల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. యువత రాష్ట్రానికి గొప్ప వనరు అని, రాష్ట్ర జిడిపి పెరుగుదలకు, కుటుంబ బాగు కోసం, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. ఖాళీగా ఉండే యువత సంఘ విద్రోహ శక్తులకు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని, చివరి వయసులో తల్లిదండ్రులను బాధపడకుండా చూసుకోవాలని, యువత సన్మార్గంలో నడిచేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్రంలోని యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 65 ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసిందని అన్నారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఆలోచనతో 60 యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి ఒకేసారి 11 వేల 600 కోట్ల నిధులను కేటాయించిందని, ఈ పాఠశాలల ద్వారా నాలుగో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అప్ గ్రేడ్ చేసి అన్ని వసతులు కల్పిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించేందుకు మనపై నమ్మకం ఉండడం చాలా ముఖ్యమని, చిన్న ఉద్యోగమైన మనం చేరితే మనలో విశ్వాసం పెరుగుతుందని, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇది తోడ్పాటు అందిస్తుందని అన్నారు. యువతకు వచ్చిన అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, జాబ్ మేళాలో వచ్చిన ఉద్యోగాల్లో ఎటువంటి సమస్య వచ్చినా అవసరమైన సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. మేగా జాబ్ మేళా నిర్వహణలో సహకరించిన డిప్యూటీ సీఎంకు ఇంచార్జి కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెగా ఉద్యోగ మేళాలో సింగరేణి జనరల్ మేనేజర్ సాలీం రాజు, వివిధ కంపెనీల ప్రతినిధులు, యువత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 3రోజులలో 32 మంది విద్యార్థులు..!

## తన స్కూల్లోనే కూతురును చేర్పించిన ఉపాధ్యాయుడు సురేష్

## కట్టుకాచారంలో ప్రభుత్వ పాఠశాలకు పెరుగుతున్న ఆదరణ

**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి :** స్థానిక ఉపాధ్యాయులు కృషి...శ్రమ.. వారి గుర్తింపు తో ప్రవేట్ పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల వైపు పరుగులు తీస్తున్నారు. స్థానిక ఉపాధ్యాయుడు తన కూతురు ను అదే బడిలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు.. దీంతో గ్రామంలో తల్లిదండ్రులు పాఠశాలలో చేర్పించేందుకు ఆసక్తి చూపారు. ఖమ్మం జిల్లా సరిహద్దు గ్రామమైన నేలకొండపల్లి మండలం లోని కట్టుకాచారం ప్రాథమికొన్నత పాఠశాల ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట కార్యక్రమం ను ప్రారంభించారు. ఉదయం పాఠశాల కు ముందు.... సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన తరువాత గ్రామంలో విస్తృతంగా ప్రచారం 'చేశారు. ముందుగా ఆ పాఠశాలలో ఉపాధ్యాయుడు గా పని చేస్తున్న ఇటిక్యాల సురేష్ తన కూతురు ఇటిక్యాల ఆరాధ్య ను తన పాఠశాలలో . చేర్పించారు. ఆ తరువాత గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్లకు వెళ్లి వారిని ఒప్పించారు. మూడు రోజులలోనే 32 మంది ని పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. ప్రస్తుతం పాఠశాలలో 60 మంది విద్యార్థులు ఉన్నారు. సోమవారం స్థానిక అంగన్వాడీ ఆయా, పంచాయతీ



కార్యాలయంలో పని చేసే సిబ్బంది పిల్లలను బడిలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామదాసు, ఇటిక్యాల సురేష్, ఎన్.కళ్యాణి లు మాట్లాడారు... గ్రామంలోని మొత్తం విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. తల్లిదండ్రులు సహకరిస్తున్నారని అన్నారు. కోదాడ లోని ఓ ప్రవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అంతా స్థానిక బడిలో చేర్పించే కార్యక్రమంలో 32 మంది చేర్పించినట్లు తెలిపారు. వారి ఉద్దేశ్యం ను సాధించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కారమయ్యేలా చూడాలి

## మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, పదరఖాస్తుదారుతో మాట్లాడారు. వారు ఏ డివిజన్ నుండి వచ్చారో, ఏ సమస్యను ఎదుర్కొంటున్నారో తెలుసుకుని సంబంధిత విభాగాలకు ఆ సమస్యలను అప్పగించారు. కమిషనర్, అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, "ప్రతి దరఖాస్తు వెంటనే పరిశీలించాలి. ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత అంశాలు తక్షణమే పరిష్కరించగలిగినవి అయితే, ఇప్పుడే



పరిష్కారం చూపించాలి. శానిటేషన్‌కు సంబంధించిన అర్జీలు వచ్చినపుడు అవి పరిష్కరించిన తరువాత సమస్య పరిష్కరమైన ఫోటోలు తీసి వాటిని నేరుగా నాకు పంపించాలి," అని స్పష్టంగా ఆదేశించారు. వచ్చిన ప్రతి అర్జీ సమర్ధవంతంగా పరిష్కారమయ్యేలా చూడాలని, ఈ ప్రజావాణి ప్రజలకు సేవలు అందించడమే ప్రాధాన్యమని కమిషనర్ అన్నారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగేలా లేకుండా, తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు నేరుగా గుర్తించి, అవి పరిష్కారానికి దారితీసేలా చేయడం ద్వారా ఖమ్మం నగరపాలక సంస్థ పౌరులకు మరింత సమర్ధవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తుందని కమిషనర్ తెలిపారు.

# దుర్గమ్మ జ్ఞాపకార్థం ఫ్రీజర్ బాక్స్ అందజేత

## నివాళులర్పించిన డాక్టర్ మట్టా దయానంద్

**తల్లాడ, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మండలం అన్నారిగూడెం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రి నరసింహ రావు అమ్మమ్మ పగడాల దర్గమ్మ దశ దీన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. పగడాల దర్గమ్మ జ్ఞాపకార్థం ఫ్రీజర్ బాక్స్ అందించిన కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ కిరణ్, తల్లాడ మండలం, అన్నారిగూడెం కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్, గోవింద్ శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్, గ్రామస్తులు పాల్గొన్నారు.





# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి :** అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ ఏసీడీపీవో రత్నకుమారి సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం పోషణ పక్షం కార్యక్రమం ను నిర్వహించారు. గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రసన్నా కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ను తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన వంటలను తినాలని అన్నారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం పౌష్టికాహారాం ను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మికుమారి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు. ఆయా లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.





# జవాబుదారీతనం పెంచేందుకు భూ భారతి చట్టం

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి :** రైతులకు జవాబుదారీతనం ను పెంచేందుకే భూ భారతి చట్టం ను ప్రవేశపెట్టినట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి లు పేర్కొన్నారు. మండలం లోని కోరట్లగూడెం, అప్పలనరసింహాపురం, రాజారాంపేట గ్రామాలలో సోమవారం గ్రామ సభలు నిర్వహించారు. అప్పలనరసింహాపురం లో వివిధ సమస్యల పై 92, రాజారాంపేట లో 55, కోరట్లగూడెం లో 98 దరఖాస్తులను అందించారు. గ్రామ సభలను ఆకస్మికంగా తనీఖీ చేశారు. రిజిష్టర్ నమోదు ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతుల వద్ద కు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్యల పై దరఖాస్తులు వస్తున్నాయి అని ఆరా తీశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడారు.. భూ భారతి చట్టం పై క్షేత్ర స్థాయిలో ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందని అన్నారు. గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, తప్షల్ హుస్సేన్. డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవి, గ్రామ పెద్దలు బచ్చలకూరి నాగరాజు,, కొత్తపల్లి సుబ్బారావు, షేక్ లాల్పాషా, షేక్ మహుబూబు బాషా, బచ్చలకూరి సత్యం, బచ్కలకూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో పర్నీచర్ దగ్ధం

## సకాలంలో స్పందించిన పైరింజన్ సిబ్బంది

**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగింది. ఓ ఇంట్లో పర్నిచర్ పూర్తిగా దగ్ధమైంది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన చింతకాయల సురేష్ అనే వ్యక్తి ఇంట్లో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. ఇంట్లో హీటర్ పెట్టి....స్విచ్ బంద్ చేయటం మరిచిపోయారు. దీంతో మంటలు వ్యాపించి అగ్నిప్రమాదం జరిగింది. ఇంట్లో ఉన్న వాషింగ్ మిషన్, ఇతర పర్నీచర్ కాలిపోయాయి. ఇంటికి నిప్పు అంటుకుంది. మంటలు ఎగిసిపడుతుండటంతో స్థానికులు స్థానిక పైరింజన్ కు సమాచారం ఇవ్వటంతో స్పందించారు. సకాలంలో సిబ్బంది ఘటనా స్థలం కు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో -దాదాపు రూ.1.50 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలుస్తుంది.



## నాకు న్యాయం చేయండి

**విలేకరుల సమావేశంలో బాధితురాలు సిహెచ్ అనుపమ**



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జాతి) :** స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలు సిహెచ్ అనుపమ (%ఔ/హ%) శ్రీనివాసరావు (లేటు) మాట్లాడుతూ దానవాయిగూడెం రోడ్డు సారథి నగర్ బొడ్రాయి సెంటర్ ప్రాంతంలో నివాసం ఉంటుందని అత్త , మామ , మరిది , తోటి కోడలు తో తనకు తన పిల్లలకు ప్రాణహాని ఉందని మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారు అని ఆరోపించారు . ఉమ్మడి ఆస్తిని తన పిల్లలకు చెందకుండా మరిది మణికుమార్ గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించుకుని తనపై అసత్య ప్రచారాలు ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు . తను లేని సమయంలో నివసముంటున్న ఇంటి పై రేకులు తొలగించడం , కరెంట్ కట్ చేయడం ఇంట్లో ఉన్న ఇంపార్టెంట్ డాక్యుమెంట్లు దొంగిలించడం జరిగిందని ఆరోపించారు . అట్టి విషయాన్ని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో పలుసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని పైగా తమపై కేసు నమోదు చేస్తామని బెదిరించారని అన్నారు . దీనిపై విచారణ చేపట్టి రక్షణ కల్పించి తనకు తమ పిల్లలకు తగిన న్యాయం చేయాలని కోరారు . అటి ఆస్తి కోర్టులో ఉందని , కోర్టు తీర్పు వచ్చేంతవరకు తనను అక్కడే ఉండే విధంగా చూడాలని పత్రిక ముఖంగా వేడుకున్నారు .

## పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి నేషనల్ హైవే అధికారులతో సమావేశం

**పనులు వేగవంతం చేయాలని ఆదేశించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఖమ్మం జిల్లాలోని పంచాయతీరాజ్ శాఖ రహదారులు భవనాలు , నేషనల్ హైవే అథారిటీ అధికారులతో ఖమ్మం లోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైన స్కీముల ద్వారా మంజూరు కాబడిన రోడ్లు వంతెనలు తదితర పనులను జిల్లా పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట్ రెడ్డితో క్షుణ్ణంగా సమీక్ష చేసి పనుల పురోగతిని సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మంజూరైన రోడ్లు తదితర పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అలాగే ఎన్ హెచ్ ఏ ఐ సి, ఆర్ ఎఫ్ పనుల ద్వారా మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి సంబంధిత అధికారులతోను అదేవిధంగా ఖమ్మం జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పురోగతిని సమీక్షించి అవసరమైన చోట సర్వీస్ రోడ్ల నిర్మాణానికి తగు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు.



## భగత్ వీడులో సామూహిక సీమంతాలు

**కూసుమంచి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలం నాయకన గూడెం సెక్టార్ పరిధిలో పోషణ పక్షంలో భాగంగా సామూహిక సీమంతాలు అన్నప్రాసనలు అక్షరాభ్యాసం ఫుడ్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుమలాయపాలెం ప్రాజెక్టు సీడీపీఓ కవిత గర్భిణీలను ఉద్దేశించి ప్రసంగిస్తూ 1000 రోజుల ప్రాముఖ్యత గర్భిణీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఐఎఫ్ఎ రక్తహీనత వీటన్నిటి గురించి వివరించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూసుమంచి మండలం ఎమ్మార్వో కరుణశ్రీ గర్భిణీలు బాలింతలు పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి వివరించారు. అలాగే నాయకన గూడెం సబ్ సెంటర్ డాక్టర్ ఆశ మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవలసిన ఐరన్ ,కాల్షియం టాబ్లెట్స్, గర్భిణీల ఏఎన్సీ ల గురించి వివరించారు. హాజరైన వారందరి చేత పోషణప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి , ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అంగన్వాడీ టీచర్స్ ,భగత్ వీడు తండా ప్రైమరీ స్కూల్ టీచర్స్ పంచాయతీ సెక్రటరీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్స్ గ్రామంలో ఉన్న పెద్దలు పాల్గొన్నారు..

**పాలేరు సెక్టారులో...**

పాలేరు సెక్టార్ పరిధిలో పోషణ పక్షంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం ఫుడ్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుమలాయపాలెం ప్రాజెక్టు సీడీపీఓ కవిత, కూసుమంచి మండలం మెడికల్ ఆఫీస్ సాయి, పాలేరు సబ్ సెంటర్ ఏఎన్ఎం, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ పుష్పవతి,రమాదేవి,సువర్చల,ఉమ, అంగన్వాడీ టీచర్స్, పంచాయతీ సెక్రటరీ హరీష్,సైదులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్స్,హెల్త్ సూపర్వైజర్ కిరణ్, గ్రామంలో ఉన్న పెద్దలు పాల్గొన్నారు.





## ఎమ్మెల్సీ కవితకు గజమాలతో ఘనంగా స్వాగతం

**బీఆర్ఎస్ నాయకుడు దేవరపల్లి పట్టాభిరామ్**

**ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ కవిత**

**కల్లూరు, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి)ద:** మండల పరిధిలో లింగాల గ్రామంలో ఆదివారం రాత్రి ఎమ్మెల్సీ కవితకు అభిమానులు కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు.గిరిజన సంప్రదాయంతో కోలాట నృత్యాలతో అలరించిన మహిళలు.లింగాలలో దేవరపల్లి పట్టాభిరామ్ గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కవిత కు మండల పరిధిలోని బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం తెలిపారు.లింగాల గ్రామం గులాబీమయం అయింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.యువత రాజకీయాల్లోకి రావాలని దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని అన్నారు.సాయంత్రం ఐదు గంటల నుండి ఎమ్మెల్సీ కవిత రాక కోసం పెద్ద ఎత్తున మహిళలు అభిమానులు ఎదురు చూశారు.అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కవితకు ఘన స్వాగతం పలికారు.అనంతరం లింగాల గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధు,ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,మాజీ ఎంపీపీ రఘు,మాజీ జెడ్పీటీసి అజయ్ కుమార్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, పెదకంటి రామకృష్ణ బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## సైబర్ నేరస్తుడు అరెస్ట్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ముద్దాయి అయిన ఎం కె తమిళగన్ కొంతమంది మంది ముద్దాయిలతో కలిసి బాదితునికి ఆనెస్ట్ ప్రైవేట్ ఉద్యోగం ఇప్పిస్తామని తరువాత ఇన్వెస్ట్మెంట్స్ చేస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని అతనిని మోసం చేసి అతనా వద్ద నుంచి మొత్తం Rs.9,25,575/- లను దోచుకొన్నారు. అట్టి దోచుకొన్న డబ్బులను ముద్దాయిల యొక్క బ్యాంక్ అకౌంటు లకు పంపుకున్నారు. విచారణ లోఎం కె తమిళగన్ బ్యాంక్ అకౌంటు నకు బాదితుని డబ్బులు జమ అయినట్టు రుజువు కావటంతో, ఎం.కె తమిళగన్ అడ్రసు తెలుసుకొని అతనిని సోమవారం అరెస్ట్ చేయగా అతను ఇంకా కొంతమంది మంది ముద్దాయిలతో కలిసి ఇట్టి నేరం చేశారని ఒప్పుకొనగా. సోమవారం ఎం కె తమిళగన్ ను అతని ఇంటి వద్ద అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం ఖమ్మం సైబర్ క్రైమ్ కోర్టు నందు హాజరు పరుచనైనది. ఈ విచారణ లో ఎం కె తమిళగన్ యొక్క అకౌంటు మీద మరో పదిహేడు (17) కేసులు నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ నందు నమోదు అయినట్లు తెలిసింది. ఈ కేసును ఛేదించటానికి సైబర్ క్రైమ్ ఖమ్మం పోలీస్ అహర్నిశలు శ్రమించి, సోమవారం నమ్మదగ్గ సమాచారంతో ముద్దాయి ఎం.కె తమిళగన్ ను అరెస్ట్ చేసి అతనిని అక్కడి నుంచి ఖమ్మం తీసుకవచ్చి కోర్టు నందు హాజరుపరుచనైనది. ఈ కేసుని ఛేదించడంలో ముఖ్య పాత్ర వహించిన అధికారులు, సైబర్ క్రైమ్ డిఎస్పి సిహెచ్ ఆర్ వి. ఫణిందర్ ఆధ్వర్యంలో జి.రంజిత్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,ఎం. విజయ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వై వి. కృష్ణ రావు, కానిస్టేబుల్ మరియు టి. కిషన్ రావు, కానిస్టేబుల్, సిబ్బంది ని ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ అభినదించినారు.

# ఖమ్మం- దేవరపల్లి హైవే నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఖమ్మ ఎంపీ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక దేవరపల్లి నేషనల్ హైవే నిర్మాణ పనుల పురోగతిని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం పరిశీలించారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ బ్రిడ్జి వద్ద నుంచి కోదాడ మార్గంలో, ధంసలాపురం వరకు ఎన్ హెచ్ ఏఐ పీడీ దివ్యతో కలిసి స్వయంగా పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి మేరకు.. ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రిని కలిసి ధంసలాపురం వద్ద సర్వీస్ రోడ్ మంజూరు చేయించగలిగామని అన్నారు. వీలైనంత త్వరగా దేవరపల్లి హైవే నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత అగ్రహారం రైల్వే బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. స్థానికులు పలు సమస్యలను వివరించగా.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో..: మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాధ బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్ర శేఖర్, బ్రహ్మ రెడ్డి, తమ్మినేని నవీన్, రాధాకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ భద్రకాళి, అంబేద్కర్, నార్ల శ్రీనివాస్, నందగిరి శ్రీనివాస్, ఆయా ప్రాంతాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోటార్ సైకిళ్ల దొంగలు అరెస్ట్



**పెనుబల్లి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం వివిం బంజర పోలీసులు అనుమానాస్పద ఇద్దరు వ్యక్తుల నుండి సుమారు 12,45,000 రూపాయల విలువ గల 18 మోటర్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం అనగా 20 ఎప్రిల్ 2025 న సాయంత్రం 03.15 గంటల సమయంలో వి.యం బంజర పోలీస్ స్టేషన్ ముందు వి.యం బంజర ఎస్సై కె. వెంకటేష్ తన సిబ్బంది తో వాహనాలు తనికి చేయుచుండగా అదే సమయంలో ఇద్దరు వ్యక్తులు ఖమ్మం వైపు నుండి వి. యం బంజర వైపు వస్తున్న రెండు మోటార్ సైకిళ్ళ మీద వస్తున్న ఇద్దరి వ్యక్తులను ఆపి తనిఖీ చేయగా మోటార్ సైకిళ్ళకు సంబందించిన ఎటువంటి పేపర్లు చూపకుండా తడబడుతూ సమాదనం సరిగా చెప్పనందున అనుమానంతో అట్టి వ్యక్తులను విచారించగా వారి పేర్లు 1). మక్కెళ్ల నాగరాజు (తండ్రి కోటేశ్వరరావు), వయసు 26 సంవత్సరాలు, కులం వడ్డెర, వృత్తి తాపీపని అని ,అర్బన్ కాలనీ దమ్మపేట గ్రామం మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మరియు 2), చల్లా శివప్రసాద్ (తండ్రి వీరబాబు),వయసు 28 సం.లు, కులం వడ్డెర, వృత్తి కారు డ్రైవరు తుంబూరు గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా, ప్రస్తుతం నివాసం ద్వారకాపురి కాలనీ, సత్తుపల్లి అని చెప్పారని గత కొంత కాలంగా వివిం బంజర పోలీస్ స్టేషన్ పరిదిలో 07 మోటార్ సైకిళ్ళను, సత్తుపల్లిలో 03 మోటార్ సైకిళ్ళను, వేంసూర్ పోలీస్ స్టేషన్ పరిది లో 03 మోటార్ సైకిళ్ళను ఏలూరు జిల్లా పెద్ద వేగి లో 01 మోటార్ సైకిల్ ను, అశ్వారావుపేట, జంగారెడ్డిగూడెం ఏరియా లో 04 మోటార్ సైకిళ్ళను మొత్తం 18 మోటార్ సైకిళ్ళను దొంగతనం చేసి వాటిని పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామంలో నలుగురు వ్యక్తులకు ఓర్సు వెంకట నారాయణ, పందేళ్ల సింహాద్రి, తిరుమలకొండ కొండలరావు, బతుల కొండలరావు అను వ్యక్తులకు 04 మోటార్ సైకిళ్ళను. అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామంలో నలుగురు వ్యక్తులు దేరంగుల నాగ సాయి (సాయి), ఉప్పతల సతీష్, ఉప్పతల గోపి, ఉప్పతల రాజు అను వారికి 04 మోటార్ సైకిళ్ళను అమ్మి వచ్చిన డబ్బులను ఇద్దరం సమానంగా పంచుకొని వాటితో మద్యం తాగి, కోడి పందేలు, పేకాట ఆడి తమ జల్సాలకు ఖర్చు పెట్టుకున్నారని తెలిపారు. వి యం బంజర పోలీస్ స్టేషన్ పరిది లో న్యూ పంజాబీ ధాబా వద్ద, తిరువూరు రోడ్డు లో హోటల్ ముందు దొంగిలించిన రెండు మోటార్ సైకిళ్ళను ఎన్ఎస్పి కాల్వ ప్రక్కన్న దాచి పెట్టి సోమవారం వాటిని తీసుకొని రాజపురం వెళ్ళి వారి బంధువులకు అమ్ముకోవడానికి వెళుతున్నామని చెప్పారని తెలిపారు. ఇట్టి సుమారు 12,45,000 రూపాయల విలువైన 18 మోటార్ సైకిళ్ళను స్వాదినం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలన్నిటికీ పరిష్కారం

### ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక గత పది ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ధరణి పేరిట రైతులను చాలా ఇబ్బంది పెట్టారని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏడాది పాటు ఎంతో శోధించి భూ భారతి చట్టాన్ని రూపొందించారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం లో నిర్వహించిన రైతు అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా.. అసైన్డ్, సీలింగ్, సాదా బైనామా.. తదితర భూ సమస్యలకు కచ్చితంగా పరిష్కారం లభిస్తుందని అన్నారు. గతంలో రైతుల గోసలు పట్టించుకున్న నాధుడే లేరని అన్నారు తనకు మాదాపూర్ గ్రామంలో 40 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని కరోనా సమయంలో రెండేళ్లు ఆ గ్రామ వెళ్ళకపోవడంతో వేరే ప్రాంతంలో ఉండే ఒక వ్యక్తిపై కొంత భూమి ఎక్కిందని అప్పట్లో ధరణి ద్వారా సమస్య పరిష్కారం కాకపోవటంతో కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చిందని ఇక సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీజ అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆర్డిఓ నరసింహారావు హాజరైనారు. ఈ సదస్సులో రైతులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్ర శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్ళెం వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మారెమ్మ గుడి చైర్మన్ వీరారెడ్డి, సంఘమేశ్వర స్వామి చైర్మన్ .. మద్ది వీరారెడ్డి, బుజంగారెడ్డి ఏ. యం. సి డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి , మద్ది కిశోర్ రెడ్డి మాజీ సర్పంచ్ లు బోడ వెంకన్న, పేరుమళ్ళ రవి, ధరవత్ బాబు, తేజవత్ పంతులు, బానోత్ పాప నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 35 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్ళలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో 35 మందికి రూ. 11.23 లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాలకు చెందిన ప్రజలకు లబ్ధి చేకూరింది. సందర్భంగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ అనేది పేదలకు వరం లాంటిదని తెలిపారు. అందుకే.. వారికి సకాలంలో బిల్లులు మంజూరు చేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం చెక్కులు మంజూరు చేస్తోందని, అవవకాశాన్ని అర్హులైన పేదలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పేరు హరినాధ బాబు, తిరుమలాయపాలెం కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు కన్నెబోయిన సీతారామయ్య, అనంత రెడ్డి, ముస్తఫా, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, మంకేన వాసు, లింగాల రవి, కాంపాటి వెంకన్న, పాపా నాయక్, కానుగుల రాధాకృష్ణ, దేగల ఉపేందర్, బాణోత్ హరినాథ్, ఊటుకూరి రంజిత్, గడ్డం శ్రీకళా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 673 వాహనదారులు

### వాహనాలు నడుపుతున్న 21 మంది మైనర్ డ్రైవర్లపై కేసులు నమోదు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఏప్రియల్ 20 న మద్యం సేవించి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడిన 673 మందితో పాటు నిబంధనలు విరుద్ధంగా రోడ్లపై వాహనాలు నడుపుతున్న 21 మంది మైనర్ డ్రైవర్లపై కేసులు నమోదు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రాణాలు కోల్పోవడం, ప్రమాదాల బారిన పడడమే కాకుండా కుటుంబాలకు శిక్ష వేసిన వారు అవుతున్నారని తెలిపారు. మద్యం సేవించి వాహనాల నడుపుతూ పట్టుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యల కోసంన్యాయస్థానంలో హాజరుపరుస్తున్నామని పెర్కొన్నారు. ఇప్పటికే పలువురికి ఒక రోజు చొప్పున జైలు శిక్ష/ జరిమానా విధించడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా శని, ఆది వారాలలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో అయా రోజుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఇటీవల నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా.. వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హజరుపరచగా న్యాయమూర్తి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. మైనర్ డ్రైవింగ్, డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుయని, మైనర్లు ఎవరూ కూడా వాహనాలు నడపవద్దని సూచించారు.